@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || ఆదివారం 02, జూన్ 2024 || పేజీలు: 04

## నేడు తెలంగాణ దశాబ్ది

# ఉత్సవాలు



### గవర్నర్‌ను కలిసి ఆహ్వానించిన సీఎం రేవంత్

### ఉదయం గన్‌పార్క్‌లో సీఎం రేవంత్ నివాళి

- పరేడ్ గ్రౌండ్‌లో జెండావిష్కరణ
- ప్రజలనుద్దేశించి ప్రసంగం
- ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు
- జయజయహే తెలంగాణ గీతావిష్కరణ
- కవులు, కళాకారులు, ఉద్యమకారులకు సన్మానం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూన్1:

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ వేడుకల్లో అందరినీ భాగస్వాములను చేయనుంది. గత పదేండ్లలో లేని విధంగా అందరినీ కలుపుకుని, రాజకీయాలకు అతీతంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఉదయమే గన్‌పార్క్ వద్ద అమరులకు సిఎం రేవంత్ నివాళి అర్పించి, అక్కడి నుంచి పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉత్సవాలకు గవర్నర్ రాధాకృష్ణన్‌ను సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు స్వయంగా ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా రావాలని సోనియాను ఆహ్వానించినా ఆమె రాక మిగతా 2లో..





## నేటితో రాష్ట్రానికి

# సంపూర్ణ విముక్తి

### హైదరాబాద్.. ఇక తెలంగాణకు మాత్రమే రాజధాని

- విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సింహభాగం మనకే..
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం..
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు: సీఎం రేవంత్
- సోనియా వల్లే దశాబ్దాల కల సాకారమైంది: పొంగులేటి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, జూన్ 1:

"ఈ ఏడాది జూన్ 2కు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఈ రోజుతో తెలంగాణ రాష్ట్రానికి సంపూర్ణ విముక్తి లభించింది. విభజన చట్టం ప్రకారం ఇంతకాలం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇకపై తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుంది. దీంతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సింహభాగం రాష్ట్ర ప్రజలకే దక్కుతాయి" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ... పదేళ్లు పూర్తి చేసుకుని 11వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. రాష్ట్ర సాధన పోరాటంలో పాల్గొన్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల మిగతా 2లో..


Telangana Public Service Commission
GROUP-I SERVICES (GENERAL RECRUITMENT)
NOTIFICATION No. 02/2024
Download Hall-Ticket

## గ్రూప్–1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు విడుదల

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూన్1:

తెలంగాణలో గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం హాల్‌టికెట్లను విడుదల చేసింది. జూన్ 9న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట జరిగే ఈ పరీక్ష రాసే అభ్యర్థులు మిగతా 2లో..

## ఏపీలో ఎన్‌డిఏ కూటమిదే అధికారం

- విపక్షానికి పరిమితం కానున్న వైకాపా
- తెలంగాణలో ఎంపి సీట్లను పెంచుకోనున్న కాంగ్రెస్




వివరాలు 02లో..

## లోక్‌సభ ఎన్నికలకు

# కౌంటింగ్‌కు ఏర్పాట్లు

### కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమేరాలతో నిఘా..

### ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లకు అనుమతి లేదు..

### లెక్కింపునకు 10వేల మంది సిబ్బంది వినియోగం..

### మీడియాతో ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూన్1:


తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌నకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర సీసీ కెమారాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. తెలం గాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాల కు.. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి మే 13న ఎన్నికలు నిర్వహించగా... జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ఏజంట్లకు సెల్ ఫోన్‌లకు అనుమతి లేదన్నారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రత ఉంటుందని మిగతా 2లో..

## కొండగట్టులో హనుమజ్జయంతి

- రామనామస్మరణతో మార్మోగిన క్షేత్రం
- భక్తుల రాకతో కిటకిటలాడిన ఆలయం
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ యాస్మిన్ భాషా



వివరాలు 02లో..



## మళ్లీ మోడీకే ప్రజల పట్టం

- మూడోసారి ప్రధానిగా మోడీ
- దేశవ్యాప్తంగా ప్రజల తీర్పు
- అన్ని ఎగ్జిట్ ఫలితాల్లో ఎన్‌డిఎకు మొగ్గు
- 400 సీట్ల సంఖ్యను చేరుకోదని వెల్లడి
- ఇండియా కూటమికి పెరిగిన బలం
- బలమైన ప్రతిపక్షంగా చేరకునే అవకాశం

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ–జూన్1:

మోడీ మూడోమారు ప్రధాని కావడం ఖాయమని ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడించాయి. మరోమారు బిజెపి కూటిమిదే అధికారమని తేల్చింది. దాదాపు అన్ని సంస్థలు నంబర్ అటుఇటుగా మిగతా 2లో..

# నేటితో రాష్ట్రానికి సంపూర్ణ విముక్తి..

(మొదటి పేజీ తరువాయి..)

నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టడంతోపాటు ప్రజాస్వామిక వాతావరణాన్ని పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రజాపాలన అందిస్తామని పునరుద్ఘాటించారు. అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రం నిలిచేలా భవిష్యత్తు ప్రణాళికలు, సరికొత్త విధానాల రూపకల్పన మొదలైందని ఓ ప్రకటనలో తెలిపారు. కాగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని.. దశాబ్దాల కలను సాకారం చేసింది సోనియాగాంధీనే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఓ ప్రకటనలో తెలిపారు. కాగా, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ముందుకు తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర ప్రజలకు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన వారందరికీ నివాళు లర్పిస్తున్నట్లు వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు.

# లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

వికాస్‌రాజ్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌంటింగ్ కేంద్రంలో ఉండే ఏజెంట్లు, సిబ్బంది సెల్‌ఫోన్లు వినియోగించేందుకు అనుమతిలేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లవద్దని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర నాలుగంచల భద్రతతో పాటు 144 సెక్షన్ విధించినట్లు వికాస్‌రాజ్ తెలిపారు. ఉదయం 6 గంటలకు, ఏజెంట్లు ..ఉదయం 7 గంటలకల్లా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. పోస్టల్ ? బ్యాలెట్‌ను లెక్కించేందుకు 19 కౌంటింగ్ కేంద్రాలు,276 టేబుల్స్ ఏర్పాటు చేశారు. అలాగే 135 స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం తెలంగాణ వ్యాప్తంగా 34 కేంద్రాల్లో కౌంటింగ్ జరుగుతుంది. మూడు చోట్ల 24 రౌండ్లు ఉన్నాయన్నారు. యాకుత్‌పుర, చొప్పదండి, దేవరకొండలో 24 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవుతుందన్నారు. ఆర్మూర్ , భద్రాచలం, అశ్వారావుపేటలో 13 రౌండ్లు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలలోపు కౌంటింగ్ పూర్తిఅయ్యే అవకాశం ఉందని వికాస్‌రాజ్ తెలిపారు. సర్వీసు ఓటర్ల కోసం కేటాయించిన ఇటిపిబి ఓట్ల లెక్కింపు కూడా, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాల్లోనే నిర్వహిస్తారు. వీటికోసం వేరేగా టేబుళ్లను ఏర్పాటు చేశారు. వివి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు కోసం ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోనే ప్రత్యేక క్యాబిన్‌లను ఏర్పాటు చేశారు. ఫలితాలను ప్రకటించడానికి ప్రతీ లెక్కింపు కేంద్రంలో బోర్డులను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలవద్ద నాలుగంచెల భద్రతా వ్యవస్థను, బారికేడింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతీచోటా తనిఖీలు నిర్వహిస్తారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 276 టేబుళ్లు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో, అత్యల్పంగా 13 రౌండ్లలో లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో 2,400 మందికి పైగా మైక్రో అబ్జర్వర్లు ఉంటారని వికాస్‌రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10వేల మంది సిబ్బంది పాల్గొంటారని వివరించారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

కమిషన్ వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తులు స్వీకరించగా.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.03 లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. పరీక్ష రోజు ఉదయం 9గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థుల్ని అనుమతించనున్నారు. పది దాటితే పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తామని.. ఆ తర్వాత ఎవరినీ లోపలికి అనుమతించేది లేదని అధికారులు స్పష్టంచేశారు.


# మహిళను బెదిరించి హోంగార్డ్ అత్యాచారం

## - ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు

**నేటి ఫోకస్ న్యూస్, విజయనగరం-జూన్1:**

రక్షించాల్సిన పోలీసులే.. భక్షకులుగా మారుతున్నారు. కన్ను మిన్ను కానకుండా స్త్రీలపై తమ కామవాంఛ తీర్చుకుంటున్నారు. బైక్‌పై వెళ్తున్న ఓ జంటను పోలీస్ వాహనంలో తన స్నేహితుడితో కలిసి వచ్చిన ఓ హోంగార్డ్ అడ్డగించి, బెదిరించి మహిళను తుప్పల్లోకి తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు దిశ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయనగరం నుంచి కుమిలి వెళ్లే రహదారిలో బైక్‌పై తన కుటుంబసభ్యుడితో కలిసి వెళు తున్న సుమారు 45 ఏళ్ల వయసు కలిగిన మహిళను చూసిన హోంగార్డ్, అతని స్నేహితుడు పోలీస్ వాహనంపై వాని వెనుక వెళ్లి కుమిలి వెళ్లే రహదారిలో నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతం వద్ద బైక్‌ను ఆపారు. అనంతరం బైక్‌పై ఉన్న వ్యక్తిని హోంగార్డ్ బెదిరించి, అక్కడే తన స్నేహితుడిని ఉంచి, మహిళను సమీప పొదల్లోకి తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఫిర్యాదుతో దిశ పోలీసులు కేసు నమోదుచేశారు. అయితే లైంగికదాడికి పాల్పడిన హోంగార్డ్ ఎవరనేది ఇంకా నిర్ధారణ కాలేదని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని దిశ సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

# నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు




(మొదటి పేజీ తరువాయి..)

అనుమానమని అంటున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జూన్ 2న ఉదయం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ సందర్భంగా జయజయే తెలంగాణ గీతాన్ని సిఎం రేవంత్ జాతికి అంకితం చేయనున్నారు. కళాకారులు, కవులు, ఉద్యమకారులను సన్మానించానున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం 2014 నుంచి 2023 దాకా పదేండ్లలో ఒక్కసారి కూడా ఉద్యమకారులను ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానించలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలని ఉద్యమకారులందరికీ ఆహ్వానం పంపించింది. కలెక్టర్ల ద్వారా ఆహ్వానాలు వెళ్లాయి. ఆవిర్భావ వేడుకల్లో ఆదివారం ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల కవాతు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్నివాల్, లేజర్ షో లాంటి కార్యక్రమాలతో పాటు ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు సీఎం రేవంత్, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియా రావడం లేదని తెలుస్తోంది. అంతకంటే ముందే ఈ అంశం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సోనియా ఆహ్వానాన్ని బీజేపీ నేతలు తప్పుబట్టారు. అయితే తెలంగాణ దేవత అయిన సోనియాను ఎందుకు ఆహ్వానించకూడదని ప్రశ్నించారు అధికార పార్టీ నేతలు. చివరికి వ్యక్తిగత కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయ్యింది. జూన్ 2న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆవిర్భావ వేడుకలకు సోనియాను ఆహ్వానించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన భేటీలో కేబినెట్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఢిల్లికి వెళ్లి ముఖ్య అతిథిగా రావాలంటూ ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే ఈ వేడుకలకు సోనియా గాంధీ హాజరు కావడం లేదని ఏఐసీసీ తెలిపింది. అనారోగ్యం కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు చేసుకున్నట్లు పేర్కొంది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఆదివారం సోనియా గాంధీ తెలంగాణకు రావాల్సి ఉంది. వైద్యుల సూచన మేరకు తెలంగాణ పర్యటనకు రాలేకపోతున్నట్లు వెల్లడించారు. తెలంగాణ 10 ఏళ్ల ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాజ్ భవన్ వెళ్లి రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు రావాలని గవర్నర్‌కు సీఎం, డిప్యూటీ సీఎం పూల బోకే ఇచ్చి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్నాయి. దీంతోపాటు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీసులు ప్రకటించారు. ఈ ఆంక్షలు శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి 12 గంటల వరకు కొనసాగుతాయని వెల్లడించారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆయన్ను ఆహ్వానించారు.

# మళ్లీ మోడీకే ప్రజల పట్టం

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్‌డిఎకు మరోమారు ప్రజలు పట్టం కట్టారని వెల్లడించాయి. అదే సందర్భంలో కాంగ్రెస్ గతం కన్నా భారీగా సీట్లను సంపాదించుకుంది. ఇండియా కూటమి కూడా గణనీయంగా సీట్లు సంపాదించి గట్టి ప్రతిపక్షంగా రాబోతోందని ఫలితాలు వెల్లడిస్తున్నాయి. ఇకపోతే ఈ దఫా 400 సీట్లు అన్న బిజెపి కలలు మాత్రం నెరవేరేలా కనిపించడం లేదు. దేశం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి శనివారం సాయంత్రి వివిధ సంస్థలు తమ సర్వేలను ప్రకటించాయి. వివిధ సర్వే సంస్థలు, మీడియా సంస్థలు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేసాయి. వివిధ సర్వేలు ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటన్నిటి ఆధారంగా దేశంలో ఎవరు అధికారంలోకి రానున్నారో అంచనా వేశాయి. ముచ్చటగా మూడో సారి కూడా ఎన్డీఏ కూటమి అధికారం చేపడుతుందని దాదాపు అన్ని సర్వేల ఫలితాలు చెబుతున్నాయి. ఎన్డీఏ కూటమి గరిష్టంగా 390 స్థానాల్లో గెలిచే అవకాశాలు ఉన్నాయి. రిపబ్లిక్ - పీమార్క్, ఇండియా న్యూస్ డీ వెల్లడించింది. డైనమిక్స్, రిపబ్లిక్ భారత్ మ్యాట్రిజ్ చేసిన సర్వేలు 300 పైగా స్థానాలు కమలం పార్టీ గెలుస్తుందని చెబుతున్నాయి. సుదీర్ఘంగా ఏడు దశల్లో సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం తుది పోలింగ్ శనివారం ముగిసింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ మళ్లీ ఎన్డీయేనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఊహిస్తున్నాయి. వరుసగా మూడోసారి మోదీ ప్రధాని పదవిని అధిరోహిస్తారని చెబుతున్నాయి. రిపబ్లిక్-పీ మార్క్, ఇండియా



న్యూస్- డీ డైనమిక్స్, రిపబ్లిక్ భారత్ మొదలైన సర్వే సంస్థలు ఎన్డీయే కూటమి 350కి పైగా స్థానాలు సంపాదిస్తుందని ప్రకటించాయి. రిపబ్లిక్ భారత్-పి మార్క్ అంచనా ప్రకారం ఎన్డీయే 359 సీట్లు, ఇండియా కూటమి 154, ఇతరులు 30 సీట్లు గెలుచుకుంటారు. రిపబ్లిక్-మాట్రైజ్ ప్రకారం.. ఎన్డీయే 353-368 సీట్లు, ఇండియా కూటమి 118, ఇతరులు 43-48 సీట్లు గెలుచు కుంటారు. ఇండియా న్యూస్-డి-డైనమిక్స్ అంచనా ప్రకారం.. ఎన్డీయే 371 సీట్లు, ఇండియా కూటమి 125 సీట్లు, ఇతరులు 47 సీట్లు గెలుచుకుంటారు. అలాగే జన్‌కీ బాత్ సర్వే కూడా ఎన్డీయేకే ఓటు వేసింది. ఆ సర్వే ప్రకారం.. ఎన్డీయే 362-392 సీట్లు, ఇండియా కూటమి 141-161 సీట్లు, ఇతరులు 10-20 సీట్లు గెలుచుకుంటారు. ఎన్డీటీవీ పోల్స్ ఆఫ్ పోల్స్ ప్రకారం ఎన్డీయే 365 సీట్లు, ఇండియా కూటమి 142 సీట్లు, ఇతరులు 36 సీట్లు గెలుచుకుంటారు. టీవీ9 పోల్ స్ట్రాట్, పీపుల్స్ ఇన్‌సైట్ ఎగ్జిట్ పోల్స్ 2024 ఫలితాలను విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ స్థానాలకు సంబంధించి సంచలన సర్వే విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటు తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించిన అంచనాలను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ లోని 25 లోక్ సభ స్థానాలకు ఎన్డీయే కూటమికి 12 స్థానాలు స్తాయని అంచానా వేసింది. అందులో తెలుగుదేశం పార్టీకి 9 స్థానాలు కైవసం చేసుకోగా.. జనసేనకు 1, బీజేపీకు 2 స్థానాలు వస్తాయని పేర్కొంది. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీకి 13 స్థానాలు వస్తాయని తెలిపింది. తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు 8 సీట్లు సాధిస్తుందని తెలిపింది. అలాగే బిజెపికి 7, బీఆర్ఎస్ 1, ఎంఐఎం 1 స్థానంలో విజయం సాధించనున్నట్లు తెలిపింది. ఆరా మస్తాన్ సర్వే ప్రకారం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి 6 నుంచి 8 పార్లమెంట్ స్థానాలు వస్తాయన్నారు. ఇక బీజేపీకు 8 నుంచి 9 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటుదని తెలిపింది. ఇతరులకు 1 స్థానం అని ప్రకటించింది. అందులో బీఆర్ఎస్, ఎంఐఎంలకు ఎవరికైనా రావొచ్చు అని బుతున్నారు. ఇదే ఆరా మస్తాన్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఖచ్చితమైన అంచనాలను వెలువరించారు.

# ఏపీలో ఎన్‌డిఎ కూటమిదే అధికారం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్1:**

సార్వత్రిక ఎన్నికల పక్రియ ముగిసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. వివిధ మీడియా హౌస్‌లు, సర్వే సంస్థలు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించి, వాటిని క్రోడీకరించి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రాబోతోందో అంచనా వేశాయి. మే 13న జరిగిన ఎన్నికల్లో ఏపీలో ఇంతకుముందెన్నడూ నమోదు కాని విధంగా అత్యధికంగా 82.37శాతం పోలింగ్ నమోదైంది. భారీ పోలింగ్ తగినట్లుగానే ఎగ్జిట్‌పోల్స్ వెలువడ్డాయి. ఏపీలో తెదేపా, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 2,387 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అత్యధికంగా తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 46 మంది పోటీలో ఉండగా.. అనకాపల్లి జిల్లా చోడవరం అసెంబ్లీ నుంచి అత్యల్పంగా ఆరుగురు పోటీ చేశారు. మంగళగిరిలో నారా లోకేశ్ సహా 40 మంది బరిలో ఉన్నారు. కుప్పం నుంచి చంద్రబాబు సహా 13 మంది, పిఠాపురం అసెంబ్లీ బరిలో పవన్ సహా 13 మంది పోటీలో నిలిచారు. పులివెందుల నియోజకవర్గంలో జగన్ సహా 27 మంది పోటీ చేశారు. తెలంగాణలో ఐదు నెలల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందో ఏబీపీ - సీ ఓటర్ వంద శాతం ఖచ్చితమైన అంచనాలను వెల్లడించింది. కాంగ్రెస్ పార్టీ 64 అసెంబ్లీ సీట్లను సాధించబోతోందని బీఆర్ఎస్ పార్టీ 40 లోపు సీట్లకే పరిమితమవుతుందని అంచనా వేసింది. ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లోనూ ఎగ్జిట్ పోల్స్ ను ఏబీపీ - సీ ఓటర్ నిర్వహించింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు, లోక్‌సభ ఎన్నికలకు భిన్నత్వం ఎక్కువగా కనిపిస్తోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు వేర్వేరుగా జరగడం వల్ల ఓటింగ్ ప్రయారిటీ అంశాలు మారిపోయాయి. అందుకే ఫలితాల్లోనూ భిన్నత్వం కనిపిస్తోంది. తెలంగాణలో ఏబీపీ - సీఓటర్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ అంచనాల్లో మొదట ఓట్ షేర్‌ను పరిశీలిస్తే ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఏపీలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి అత్యధికంగా 52.9 శాతం ఓట్లు సాధిస్తుందని ఏబీపీ న్యూస్ - సీ ఓటర్ ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. తర్వాత వైఎస్ఆర్‌సీపీకి 41.7 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే వైఎస్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని కొంత మెరుపరిచారు. గత ఎన్నికల్లో ఒక్క శాతం కన్నా తక్కువే ఓట్లు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ సారి మెరుగైన ఓట్లు సాధించబోతోంది. ఈ సారి 3.3 శాతం ఓట్లు వస్తాయని ఏబీపీ - సీఓటర్ ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. ఇతరులు 2.1 శాతం ఓట్లు సాధించే అవకాశాలు ఉన్నాయి. సీట్ల ప్రకారం చూస్తే.. 52.9 శాతం ఓట్లు సాధిస్తున్న ఎన్డీఏ కూటమి ఆటోమేటిక్ గా స్వీప్ చేయంగా కనిపిస్తోంది. మొత్తం ఇరవై ఐదు లోక్ సభ సీట్లలో 21 నుంచి 25 సీట్లు కూటమి పార్టీలు సాధించే అవకాశాలు ఉన్నాయి. వైఎస్ఆర్‌సీకి 0 నుంచి 4 సీట్ల వరకూ వచ్చే అవకాశం ఉంది. అంటే వైఎస్ఆర్‌సీపీ ఖచ్చితంగా గెలిచే లోక్ సభ సీటు ఒక్కటి కూడా లేదని ఏబీపీ సీఓటర్ ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. ఎబీపీ - సీఓటర్ ఎగ్జిట్ పోల్ పూర్తిగా లోక్ సభ నియోజకవర్గాలకు సంబంధించినదే. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. ఈ లోక్ సభ సీట్ల నిష్పత్తిలోనే అసెంబ్లీ సీట్లను కూడా.. కూటమి , వైఎస్ఆర్‌సీపీ గెలుచుకునే అవకాశాలు ఉంటాయని అంచనా వేసుకోవచ్చు.




# కొండగట్టులో హనుమజ్జయంతి

**నేటి ఫోకస్ న్యూస్, జగిత్యాల-జూన్1:**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు అంజన్న ఆలయంలో హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆంజనేయస్వామి క్షేత్రం రామనామ జపంతో మారుమోగుతోంది. దీక్షా విరమణ చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కాషాయమయంగా మారిపోయాయి. పెద్ద హనుమాన్ జయంతి నేపథ్యంలో మాలదారులు, భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. శుక్రవారం సాయంత్రం నుంచి హనుమాన్ మాలధారులు విరమణ కోసం క్షేత్రానికి వేల సంఖ్యలో తరలి వచ్చారు. స్వామి దర్శనం కోసం క్యూలైన్లలో బారులుదీరారు. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత కూడా వేల సంఖ్యలో నిరీక్షిస్తూ ఉన్నారు. వారి భజనలతో క్షేత్రం శ్రీరామ నామస్మరణతో మారుమోగింది. జిల్లా కలెక్టర్ యాస్మిన్‌బాషా రాత్రివేళ ఆలయానికి వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం అంజన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయినప్పటి నుంచి భక్తులు దీక్ష విరమణ కోసం భారీగా తరలివచ్చారు. ఇప్పటికే ఆలయానికి చేరుకున్న వారు అంజన్నను దర్శించుకుని, దీక్షను విరమిస్తున్నారు. అధికార యంత్రాంగం అంతా ఇక్కడే ఉండి ఉత్సవాల నిర్వహణ చూస్తున్నారని, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వాహణపై దృష్టి పెడుతునట్లు పేర్కొన్నారు. కోనేరులో నీళ్లను ఎప్పటికప్పుడూ మార్చుతున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో 650 మంది పోలీసులతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. కొండపైకి చేరుకునేలా నాలుగు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం వరకు దీక్షాపరుల రద్దీ కొనసాగుందని అధికారులు తెలిపారు.









# పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

గత 35 ఏళ్లుగా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన పోలీసులకు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఘన సన్మానం చేశారు. పానగల్ పోలీసు స్టేషన్లో ఏఎస్ఐ గా పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర రెడ్డి మదనాపురం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గోపాల్ రెడ్డి పెద్దమందడి పోలీసు స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన చెన్నయ్యలు శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి జిల్లా ఎస్పీతో పాటు వెంకటేశ్వరరావు, అదనపు ఎస్పి (అర్మడ్ రిజర్వు) వీరారెడ్డి, ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు లు ముఖ్య అతిథులుగా హాజరై పదవీ విరమణ పొందిన దంపతులకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి మేమేంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులకు కలిసి సంతోషంగా గడపాలని భవిష్యత్తులో పోలీసు శాఖ తరపున ఏ అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ప్రభుత్వం నిర్ధేశించిన ధరకే విత్తనాలు అమ్మాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఫోకస్ న్యూస్, పెద్దవంగర :

ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకే విత్తనాలు అమ్మాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మన గ్రోమోర్ దుకాణాని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక ధరలకు విక్రయించినా, కాలం చెల్లిన మందులను విక్రయించినా యజమానులపై కేసుల నమోదుతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామన్నారు. రైతులను మోసం చేయకుండా నాణ్యమైన పత్తి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, అనపురం శ్రీనివాస్,సతీష్,ఎండి జాని, పన్నీరు వేణు,సంకేపల్లి రవీందర్ రెడ్డి, శ్రీరామ్ జగదీష్, గద్దల ఉప్పలయ్య, లింగమూర్తి, జాటోత్ వెంకన్న, యూత్ నాయకులు ఆవుల మహేష్,వినోద్, చిలుక సంపత్, పంతులు నాయక్, రామ్ చరణ్, పవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





## మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసిన
# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- ఆర్థిక సహాయం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా అందజేత


నేటి ఫోకస్ న్యూస్ ఉప్పల్:

మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన ఆటో డ్రైవర్ చుంచు నర్సింగ్ రావు కూతురు గీతాంజలి ఖమ్మం లోని మమత మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ 3 వ సంవత్సరం చదువుతుంది రెండు సంవ్సరాల నుండి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫీజు మొత్తం తానే భరిస్తూ వస్తున్నాడు మెడిసిన్ చదువు చదివే స్థోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న %దీూ=% చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి %దీూ=% చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ %దీూ=% చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చెల్లించడం నిజంగా గొప్ప విషయం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని స్పీకర్ అభినందించారు అదేవిధంగా మరింత ప్రజా సేవ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బోదాసు లక్ష్మి నారాయణ, నాగారం బాబు చిన్న దుర్గయ్య , కల్వాల అంజి , రఘు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కృష్ణరాజు స్వర్ణకుమారి కుమారులకు మార్పు స్వచ్ఛంద సంస్థ రూ.5000 చేయూత

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు జూన్ 01:

బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన నల్లమల్ల చంద్రావు నల్లమల్ల మాణిక్యం, నల్లమల్ల కృష్ణరాజు,నల్లమల్ల స్వర్ణకుమారి, వారితో పాటు మరో ఇద్దరు హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తుండగా కోదాడ దగ్గర రోడ్ యాక్సిడెంట్లు మృతి చెందగా బోనకల్ మనం రిపోర్టర్ మంద సత్యానందం, ద్వారా విషయం తెలుసుకున్న వైరా పట్టణానికి చెందిన మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత,వారు నిరుపేద కుటుంబం అయినందువలన శనివారం గోవిందపురం గ్రామంలో వారి ఇంటిదగ్గర నల్లమల్ల కౌశిక్ కార్తికుల కు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, మాట్లాడుతూ.ఒకే కుటుంబంలో ఆరుగురు చనిపోవడం చాలా బాధాకరమని మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి కౌశిక్ కార్తీక్ మరో ఇద్దరు పిల్లలను సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమాజం పట్ల బాధ్యతగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు,శ్రేయోభిలాషులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సెక్రెటరీ కోట కాటయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు ఇరుగు జానేష్ బిఆర్ఎస్ నాయకులు జెట్టెం వీరబాబు, మనం రిపోర్టర్ మందా సత్యానందం, కొత్తపల్లి జాను వారి కుటుంబ సభ్యులు నల్లమల్ల పరుశురాం, నల్లమల్ల రమేష్, కిట్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# అట్లూరి సోమేశ్వర్ ఇంట్లో బంగారం ముప్పై వేల నగదు చోరీ

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూన్ 01:

పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో గల నితిన్ ఫౌండేషన్ ఎదురుగా నివాసముంటున్న అట్లూరి సోమేశ్వర్ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా అట్లూరి సోమేశ్వర్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మాపురం గ్రామానికి వెళ్ళిన సమయంలో రాత్రి సుమారు 7 గంటల సమయంలో వారింట్లో బంగారం 30000 నగదు దొంగిలించుకు పోయారని వారిచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే క్లూస్ టీమ్ వారిని పిలిపించి ఆధారాలను సేకరించడం జరిగిందని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.



# కాళి దుర్గాదేవి ఆలయ 22వ హర్షికోత్సవ వేడుకలు

- ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్ధన
- ముఖ్యఅతిథిగా హాజరైన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

బాలంరాయి ఎంఈఎస్ క్వార్టర్స్ లో ప్రసిద్ధి చెందిన శ్రీ కాళి దుర్గా దేవి ఆలయ 22వ హర్షికోత్సవ వేడుకలను పురష్కరించుకొని, ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు జంపన ప్రతాప్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని, కాళీ దుర్గాదేవిని ప్రార్దించినట్లు తెలిపారు. ప్రజలు ఆధ్యాత్మికత భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ ఛైర్మెన్ రాజేష్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు వివేకానంద, కార్యదర్శి ఉమా మహేష్, క్రుపాల్, వెంకటేష్, రతన్ యాదవ్, రమేష్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేముల వీరేశంకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు

మిర్యాలగూడ, (నేటి ఫోకస్న్యూస్)-జూన్ 01:



నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన బంధు నకిరేకల్ శాసనసభ్యులు గౌరవ శ్రీ టైగర్ వేముల వీరేశం యొక్క జన్మదిన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తిరుగుడు రవి యాదవ్.

# లక్ష్మీపురంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 01:

బొనకల్ మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.లక్ష్మీపురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు కులమతాలకు అతీ తంగా పాల్గొన్నారు.గ్రామంలో కోదండ రామస్వామి దేవాలయం ఆవరణలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు,ప్రార్ధనలు నిర్వ హించారు. అలాగే లక్ష్మీపురం గోవిందపురం రెండు గ్రామాల మధ్య అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు కిలారు రామ కోటేశ్వరరావు, అర్చకులు మేడేపల్లి రామకోటయ్య చారి,ఇరు గ్రామాల పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సతీ సమేతంగా హనుమాన్ జయంతిలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి


మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 01:

హనుమాన్ జయంతి సందర్భంగా సతీసమేతంగా స్వామి వారిని దర్శించుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి మాధవి. అనంతరం దంపతులు ఇద్దరూ కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# అందరికీ నచ్చిన 'గ్యాంగ్ ఆఫ్ గోదావరి'




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన స్పందన వస్తోంది. కథా నేపథ్యం కొత్తగా ఉందని, ఎమోషనల్ సన్నివేశాలు కట్టిపడేశాయని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన కథానాయకుడు విశ్వక్ సేన్, దర్శకుడు కృష్ణ చైతన్య తమ సంతోషాన్ని పంచుకున్నారు. తఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో సినిమాలను ఆదరించడంలో ఎప్పుడూ ముందుంటారు. సినిమా చూసి నిజాయితీగా రివ్యూ ఇవ్వడంలో తప్పులేదు. కానీ కొందరు సినిమా చూడకుండానే రివ్యూ రాస్తున్నారు. మరికొందరైతే కావాలని నెగటివ్ రివ్యూలు రాస్తున్నారు. అలాంటి రివ్యూలను పట్టించుకోకుండా.. ఎందరో ప్రేక్షకులు సినిమాలు చూడటానికి ముందుకొస్తున్నారని అన్నారు. 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఇలా విశ్వక్ సేన్ సినిమాల ఎంపిక వైవిధ్యంగా ఉందని ప్రశంసలు రావడం ఆనందంగా ఉందని, ఇక ముందు కూడా ఇలాగే ప్రేక్షకులకు కొత్తదనం ఉన్న సినిమాలను అందిస్తానన్నారు. సినిమాకి వస్తున్న స్పందనతో చాలా హ్యాపీగా ఉన్నామని త్వరలో సక్సెస్ మీట్ నిర్వహిస్తామన్నారు. దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ప్రేక్షకుల నుంచి వస్తున్న యువత యాక్షన్ సన్నివేశాలను, డైలాగ్స్ ని బాగా ఎంజాయ్ చేస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని.. సెకండాఫ్ లో ఎమోషనల్ సన్నివేశాలు బాగా కనెక్ట్ అయ్యామని చెబుతుంటే హ్యాపీగా ఉందన్నారు. బాలకృష్ణ గారు, వారి కుటుంబం సినిమా చాలా బాగుందని అభినందించడం.. మాటల్లో చెప్పలేని ఆనందాన్ని కలిగించిందని అన్నారు.



# టొబాకో యాడ్‌లో నటించేందుకు పుష్ప నిరాకరణ

## రూ. 10కోట్లు ఇస్తామన్నా.. నో చెప్పిన బన్నీ..

'పుష్ప'తో పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అల్లు అర్జున్ పొగాకు కంపెనీల ఉత్పత్తు ల్లో నటించేందుకు నిరాకరించారు. ఓ యాడ్‌లో నటిస్తే పదికోట్లు ఇస్తామన్న ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. ఇలా పొగాకు ఉత్పత్తులకు సంబం ధించి తన దగ్గరకు వచ్చిన ఓ ప్రకటనను మరో ఆలోచన లేకుండా తిరస్కరించారు. అభిమానులను తప్పుదోవ పట్టించి, వారి ఆరోగ్యానికి నష్టం కలిగేలా ఎప్పుడూ ప్రవర్తించనని స్పష్టం చేశారు. కేవలం నటన మాత్రమే కాదు, సామాజిక బాధ్యతల విష యంలో అల్లు అర్జున్ ముందుంటారు. ఇప్పటికే మొక్కలు నాటే కార్యక్రమానికి తనవంతు ప్రచారం చేస్తూ, అభిమానులను సైతం ప్రోత్సహిస్తున్నారు. డబ్బు, పేరు ప్రఖ్యాతులు కన్నా కూడా అభిమానుల ప్రేమకే ఎక్కువ విలువ ఇస్తానని పలు వేదికలపైనా చెప్పారు. వరల్డ్ టుబాకో డే సందర్భంగా ఈ విష యం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా చక్క ర్లు కొడుతోంది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అ ర్జున్ కథానాయకుడిగా తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప: ది రైజ్'. ఈ మూవీ విడుదలైన తర్వాత దేశవ్యాప్తంగా పుష్పరాజ్‌కు విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓ ప్రము ఖ పొగాకు ఉత్పత్తుల సంస్థ బన్నిని కలిసింది. తమ ఉత్పత్తులకు ప్రచారకర్తగా ఉండాలని కోరిం ది. ఈ ఆఫర్‌ను ఆయన నిర్మొహమాటంగా తిరస్క రించారట. ఈ యాడ్ చేస్తే రూ.10 కోట్ల వరకూ ఇస్తా మని ఆఫర్ చేసినా, చేయనని స్పష్టంగా చెప్పారట. నేరుగా తీసుకోకపోయినా 'పుష్ప: ది రూల్'లో పుష్పరాజ్ ధూమపానం చేసే ప్రతి సీన్‌లోనూ బ్యాగ్రౌండ్‌లో తమ బ్రాండ్ లోగో కని పించేలా చూడాలని కోరిందట. అందుకు కూడా బన్ని నో చెప్పారట. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పుష్ప2: ది రూల్' ఆగస్టు 15న ప్రేక్షకుల ముందు కు రానుంది. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ్, అనసూయ, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తు న్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రంలోని పాటలు యువతను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.







# ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా మనమే..

## ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది: కృతిశెట్టి

శర్వానంద్, కృతి శెట్టి జంటగా వస్తున్న సినిమా 'మనమే' జూన్ 7న విడుదల వుతోంది. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు, నిర్మాత టిజి విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలో కథానాయకురాలు కృతి శెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటి వరకూ నేను చేసిన క్యారెక్టర్స్ కి డిఫరెంట్ గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటివరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్ట్రిక్ట్ గా వుంటుంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ శ్రీరామ్ గారిని ఇంత స్ట్రిక్ట్ గా వుంటుందా?! అని చాలా సార్లు అడిగాను. ఆయన అంత స్ట్రిక్ట్ గా కావాలని చెప్పారు. ఆయన విజన్‌ని ఫాలో అయ్యాను. పర్శనల్ గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్ గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త. శర్వానంద్ గారు వన్ అఫ్ ది బెస్ట్ పెర్ఫార్మర్. నిన్న సినిమా చూశాను. ఆయన ప్రతి సీన్ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎక్స్ పీరియన్స్ కనిపించింది. ఇందులో నాకు ఓ ఫేవరట్ సీన్ వుంది. ఆ సీన్ కోసం చాలా వెయిట్ చేశాను. ఎలా చేయాలో అని చాలా అలోచించాను. కానీ శర్వానంద్ గారు చాలా కాజ్యువల్ గా వచ్చి ఆ సీన్ ని ఒక్క నిమిషంలో అద్భుతంగా ఫినిష్ చేశారు. నేను స్టన్ అయిపోయాను.


కృతిశెట్టి

# మిస్టర్ అండ్ మిస్సెస్ మహి

## ప్రేక్షకులకు కనెక్ట్ కాలేకపోయిన క్రికెట్ నేపథ్యం




స్పోర్ట్స్ డ్రామాలకి పెట్టింది పేరు బాలీవుడ్. హాకీ మొదలుకుని కుస్తీ వరకూ పలు రకాల క్రీడల్ని స్పృశిస్తూ సినిమాలు రూపొందుతుంటాయి. ఈ మధ్యే అజయ్ దేవగణ్ 'మైదాన్' వచ్చింది. ఇప్పుడు క్రికెట్ నేపథ్యంలో 'మిస్టర్ అండ్ మిసెస్ మహి'. రాజ్ కుమార్ రావ్, జాన్వీ కపూర్ జంటగా నటించడం.. అగ్ర నిర్మాత కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ నుంచి వస్తుండడంతో ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. మహేంద్ర (రాజ్ కుమార్ రావ్) ఓ ఫెయిల్యూర్ క్రికెటర్. మరో ఏడాది అవకాశమిస్తే తానేంటో నిరూపించుకుంటానని బతిమాలతాడు. అయినా తండ్రి వినిపించుకోకుండా తన స్పోర్ట్స్ షాప్ నిర్వహణ బాధ్యతల్ని అప్పగిస్తాడు. మహిమ అగర్వాల్ (జాన్వీ కపూర్)తో పెళ్లి చూపులు ఏర్పాటు చేస్తారు. తన ఫెయిల్యూర్ స్టోరీ చెప్పినప్పటికీ మహేంద్ర మనసు నచ్చి పెళ్లి చేసుకోవడానికి అంగీకారం తెలుపుతుంది మహిమ. వైద్యురాలైన ఆమెకీ క్రికెట్ అంటే పిచ్చి. అలా ఆ ఇద్దరి క్రికెట్ ప్రేమ వాళ్లని ఎక్కడిదాకా తీసుకెళ్లింది? విజయవంతమైన క్రికెటర్ కావాలనుకున్న మహేంద్ర కలలు ఎలా నెరవేరాయనేది మిగతా కథ. క్రీడా నేపథ్యంలో సాగే కథలన్నీ ఇంచుమించు ఒకేలా ఉంటాయి. ఫెయిల్యూర్స్‌తో అప్పటి వరకూ అండర్‌డాగ్‌లా కనిపించిన హీరో... చివరికొచ్చేసరికి విజేతగా నిలిచి తన కలని నెరవేర్చుకుంటాడు. ఆ మధ్యలో నడిచే డ్రామా ఎంత వైవిధ్యంగా, ఎంత ఆసక్తికరంగా ఉందన్నదే సినిమా ఫలితాన్ని నిర్దేశిస్తురది. హీరోకి కోచ్ కావాలనే కోరిక కలగడం, హీరోయిన్ బ్యాట్ పట్టడంతోనే ఈ కథ ప్రయాణమేమిటో ప్రేక్షకుడికి అర్థమైపోతుంది. మధ్యలో డ్రామా కోసమని మైదానం నుంచి బయటికొచ్చి, భార్యాభర్తల మధ్య ఐడెంటిటీ గొడవని సృష్టించినా అదేమంత రక్తికట్టదు. మహిమ ఇంకా పూర్తిస్థాయి క్రికెటర్ కాకముందే, హీరో మహేంద్ర తన గుర్తింపు కోసం పాకులాట మొదలుపెట్టే సన్నివేశాలు కథకి అతకలేదు. చెప్పాల్సిన కథేమీ లేక ఇలా మరో దారిని ఎంచుకున్నట్టు అనిపిస్తుంది.